మహాత్మాగాంధీ చిరస్మరణీయుడు

మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ ఏ శ్రీధర్. కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ సరిరాం,కోఠి మహిళా కళాశాల ఎన్‌సీసీ విద్యార్థినులు, ఎంజీబీఎస్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 2

ఉస్మానియా దవాఖాన ఆవరణలో గాంధీ జయంతిని పురస్క రించుకొని గాంధీజీ చిత్రపటానికి సూపరింటెండెంట్ బి.నాగేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఎంవో-1 డాక్టర్ శేషాద్రి, డిప్యూటీ సీఆర్ ఆర్ఎంవో డాక్టర్ బండారి శ్రీనివాసులు, ఆర్ఎంవోలు డాక్టర్ సిద్దిఖీ, డాక్టర్ మాధురి, డాక్టర్ విజయ్‌కుమార్, బీఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు గొల్లపల్లి అనిల్‌కుమార్, రవి, మల్లేశ్, గోపాల్, జీపీ కృష్ణ, నరేందర్, ప్రేమ్, నరేశ్, వైద్యులు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 2

కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలో మహాత్మాగాంధీ జయంతిని పురస్క రించుకొని గాంధీ చిత్రపటానికి సూపరింటెండెంట్ డాక్టర్ కె రాజ్యలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 2**

లంగర్‌హౌస్ బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పి స్తున్న కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, నాయకులు రామారావు, సోమాచారి

బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం వద్ద నివా ళులర్పిస్తున్న డీసీ మహ్మద్ యూసుఫ్, గోల్కొండ తహసీల్దార్ అహల్యారెడ్డి

గోల్కొండ ఏరియా దవాఖానలో గాంధీ చిత్రపటానికి వాళుల ర్పిస్తున్న సూపరింటెండెంట్ మహ్మద్ మజహరుల్లా, ఆర్ఎంఓ శ్రీనివాస్ రావు – మెహిదీపట్నం, అక్టోబర్ 2

మెహిదీపట్నం ఎల్ఐసీ కాలనీ పార్కు వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సి.సంజయ్

గొప్ప దేశ భక్తులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి అని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ కొనియాడారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించు కొని జిల్లా శాఖ కార్యాలయంలో వారి చిత్ర పటాలకి పూల మాల వేసి నివాళులర్పించారు. జిల్లా శాఖ కార్యదర్శి ఎస్. విక్రమ్‌కుమార్,అసోసి యేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్,పీఆర్‌వో జహం గీర్ అలీ, ఏపీఆర్‌వో మహ్మద్ వహీద్,సభ్యులు మహ్మద్ ముస్తఫా పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 2**

సీఎం కేసీఆర్ అభినవ అంబేద్కర్

అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు

మెహిదీపట్నం అక్టోబర్ 2 : సీఎం కేసీఆర్ అభినవ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం రెండో దశ దళిత బంధు ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్సీ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని చిత్త శుద్ధితో అమలు చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. మొదటి విడుత కింద రూ.3870 కోట్లు వెచ్చించిందని, రెండో విడుతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 1100 మందికి లబ్ధి చేకూరుతుందని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో దళిత బంధు పథకం ప్రక టించాలని ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు.

ప్రజలకు అభివృద్ధిని అందిస్తున్నాం

ప్రజలకు అభివృద్ధిని అందిం చడానికి కృషి చేస్తున్నామని ఎం ఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. సోమవారం నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్, విజ య్‌నగర్ కాలనీ, రెడ్‌హిల్స్, మల్లేపల్లి, అహ్మద్‌నగర్, మెహిదీపట్నం డివిజ న్లలో 76 కోట్ల 23 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, నగర మాజీ మేయర్, మెహిదీపట్నం కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 2**

కళారంగాల్లో ప్రోత్సహించాలి

చిన్నారులను ఆసక్తి ఉన్న కళా రంగాల్లో ప్రోత్సహించాలని సినీ నటుడు సుమన్ అన్నారు. సంస్కృతి కళాధార, శ్రీ చారుచంద్ర కూచిపూడి నాట్యనికేతన్ ఆధ్వ ర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఆడిటోరియంలో సం స్కృతి వైభవం శీర్షికన వాద్య, సంగీత, నృత్య కళాప్ర దర్శనలతో చిన్నారులు అలరించారు. కళాకారులకు సినీనటులు డాక్టర్ సుమన్, ఎం.వి. బెనర్జీ, ఎన్. లక్ష్మి, నిర్వాహకులు డాక్టర్ అరిపిరాల కల్యాణ్ శాస్త్రి, భార్గవి, శివప్రసాద్ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.

- తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 2

సీఎం కేసీఆర్ పథకాలతో ప్రజలకు లబ్ధి

కొల్లూరులో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులతో బీఆర్ఎస్ నాయకులు, కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ తనయుడు మిత్ర అభిషేక్

మెహిదీపట్నం, అక్టోబర్ 2 : ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు చేపడుతున్న సంక్షేమ పథకా లతో ప్రజలకు లబ్ధి చేకూరుతోందని కార్వాన్ బీఆర్ ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ తనయుడు, బీఆర్ఎస్ నాయ కులు మిత్ర అభిషేక్ అన్నారు. కార్వాన్ నియోజకవ ర్గానికి చెందిన డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులకు ఆయన పట్టాలను అందజేశారు. ప్రజల సహకారంతో రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అఖండ మెజార్టీతో విజయం సాధించి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు.

గోషామహల్ ప్రాంతానికి చెందిన పి.పద్మగౌడ్‌కు పట్టాను అందజేస్తున్న అధికారి రాజుసింగ్

'క్రీడలు మానసికోల్లాసం ఇస్తాయి'

ప్రశంసా పత్రం అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు మైథిలి శరణ్, ఉపాధ్యక్షుడు కపాడియా

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 2 : క్రీడలు శారీరక ధారు ఢ్యంతో పాటు మానసికోల్లాసానిస్తాయని హైదరాబాద్ జిల్లా మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ అజిత్ ఎక్ బోటే అన్నారు. సోమవారం తెలంగాణ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అనుబంధ సంస్థ ఐన హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్ హనుమాన్ వ్యాయామశాలలో మొదటి మె ట్రోపాలిటన్ వెయిట్ లిఫ్టింగ్ మీట్‌ను నిర్వహించారు. మీట్‌కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మీట్‌ను, అసోసి యేషన్ అధ్యక్షుడు డి మైథిలి శరణ్, కార్యదర్శి బి.సురేశ్ కుమార్, ఉపాధ్యక్షుడు కపాడియాలతో కలిసి ప్రారంభిం చారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. 15 మంది పూర్వ వెయిట్ లిఫ్టర్‌లను సన్మానిం చారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సతీశ్ కుమార్ యాదవ్, ప్రేమ్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని శ్రీజ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకు రాలు భారతి అన్నారు. రెండేండ్లుగా నగరంలోని ప్రభుత్వ దవాఖానల వద్ద రోగులు, సహాయకులకు ఆహారం వితరణ చేస్తున్నారు. సోమవారం నిమ్స్ ప్రాంగణంలో పలువురికి ఆహారపదార్థాలు అందజేశారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ..సేవాభావం కలిగిన శ్రీజ ఆశయ సాధనకు ఫౌండేషన్ నెలకొల్పి సేవ చేస్తున్నట్లు వివరించారు. అన్నదానంతో పాటు నిత్యావసర సరుకులు, దుస్తుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండే షన్ సభ్యులు సూర్యమూర్తి, శ్రీకర్, జానకి, రమాదేవి పాల్గొన్నారు.

- తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 2